నిప్పంటించుకొని మహిళ మృతి

టేకుమట్ల, జూలై 23 : మండలంలోని పంగిడిపల్లికి చెందిన గూడెపు పావని(30) ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని మృతి చెందింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గూడెపు దేవేందర్‌రెడ్డికి మహారాష్ట్రకు చెందిన పావనితో ఆరేండ్ల క్రితం వివాహమైంది. వీరికి రెండున్నరేండ్ల బాబు ఉన్నాడు. ఇంట్లో ఏం జరిగిందో ఏమో కానీ సోమవారం ఉదయం పావని ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు మంటలు ఆర్పి చిట్యాల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. ఈ ప్రమాదంలో బాబుకు సైతం నిప్పు అంటుకుని గాయాలయ్యాయి. పావని మృతికి కుటుంబ కలహాలే కారణం అయి ఉండొచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. మృతురాలి తల్లిదండ్రులు మహారాష్ట్ర నుంచి వస్తున్నారని, వారు పిటీషన్ ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

ఐటీడీఏ ఏవోగా సున్నం రాంబాబు

ఏటూరునాగారం, జూలై 23 : ఐటీడీఏ ఏవోగా సున్నం రాంబాబు బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఏవోగా పనిచేస్తున్న దామోదర్‌స్వామిని ఉట్నూరు ఐటీడీఏకు బదిలీ చేశారు. అక్కడ ఏవోగా పనిచేస్తున్న రాంబాబును ఏటూరునాగారం ఐటీడీఏకు బదిలీ చేశారు. దీంతో ఆయన మంగళవారం విధుల్లో చేరారు. ఈ మేరకు ఆయన పీవోను మర్యాద పూర్వకంగా కలిశారు. విధుల్లో చేరిన ఆయన ఐటీడీఏ ఆవరణలోని భీం విగ్రహానికి పూలమాల వేశారు.

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

ములుగురూరల్, జూలై 23 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు లేకపోవడంతో పాటు కోచ్ ఫ్యాక్టరీ ఉసే లేదన్నారు. బడ్జెట్ విషయంలో వివక్ష చూపటం మంచిది కాదని, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపించిన తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించడం అన్యాయమన్నారు.

టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఎన్నిక

కృష్ణకాలనీ, జూలై 23: టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా పూర్తి కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడిగా పెండెల దేవరాజ్ మాదిగ, కార్యదర్శిగా బచ్చల చిరంజీవి నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రాజయ్య మాదిగ నియామక పత్రం అందజేశారు.

నియామకపత్రం అందజేస్తున్న రాజయ్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **G.RAVEENDHAR** (Old Name). **S/o. VENKAIAH,** R/o. H.No. 22-8-52, Doctors Colony, Phase - II, Warangal -506002, T.S., That have changed my name as **GATLA RAVINDER** (New Name), **S/o. VENKAIAH.** NTW-0407

CHANGE OF NAME

★I, **NIMMANI SANTOSH, S/o. SRIHARI,** R/o. H.No. 19-10-207, Shambunipet, Rangashaipet, Warangal Dist.- 506002, T.S., Have changed my name as **NIMMANI SANTHOSH, S/o. SRIHARI.** NTW-00

★I, **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPAL CHARY** (Old Name), R/o. Jaggannapet (v), Mulugu(mdl) & Dist.-506343, T.S., Have changed my name as **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPALA CHARY** (New Name). NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఆర్థిక స్వావలంబనకు మహిళా శక్తి క్యాంటీన్లు

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 23 : మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు మంగళవారం కలెక్టర్ ఐడీవోసీలో రూములను పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటుపై డీఆర్డీవో నరేశ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని మండలాలు, కలెక్టరేట్‌లో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం మహిళా సంఘాల ద్వారా ప్రతిపాదనలు స్వీకరించాలని ఆదేశించారు. క్యాంటిన్‌కు బిజినెస్ మోడల్స్ రూపొందించాలని డీఆర్డీవోకు సూచించారు.

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ

సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతుల

ప్రజాపాలన దరఖాస్తుల రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

సమస్యలు పరిష్కరించి అర్హులకు రుణమాఫీ చేసేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో రుణ మాఫీపై జిల్లా వ్యవసాయ అధికారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 16, 502 మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ జరుగుతుందన్నారు. ఇందులో సహకార బ్యాంక్‌ల్లో 2,853 మంది రైతులకు రూ.13.61కోట్లు, వాణిజ్య బ్యాంకుల్లో 13,649 మందికి రూ.80.5 కోట్లు మాఫీ అయినట్లు చెప్పారు. ఇందులో ఎవరికైనా రుణమాఫీ జరుగకపోతే మండల, జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. రైతుల సందేహాలు నివృత్తి చేసుకునేందుకు శ్రీ బాపు సహాయ వ్యవసాయ సంచాలకులు (టెక్నికల్) 72888 94710, డీఏవో విజయభాస్కర్ 72888 94787 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవాలి

ప్రజాపాలన దరఖాస్తుల్లోని తప్పులు సరిచేసుకోవడానికి లబ్ధిదారులకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పోర్టల్‌లో తప్పులను సరిచేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో, మున్సిపల్, కలెక్టరేట్ కార్యాలయాల్లో సేవా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయనవెంట సీపీవో సామ్యూల్, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఏవో విధులు ఎంతో కీలకం..

కలెక్టరేట్‌లో ఏవో విధులు ఎంతో కీలకమని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న మహేష్‌బాబు ఇటీవల ములుగు జిల్లాకు బదిలీ కాగా, మంగళవారం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఏవోను కలెక్టర్ సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ సంఘం అధ్యక్షుడు సామ్యూల్, వైస్ ప్రెసిడెంట్ అవినాశ్, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డీపీఆర్వో శ్రీనివాస్, డీఏవో విజయభాస్కర్, ఉద్యాన అధికారి సంజీవరావు, డీఆర్డీవో నరేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్‌రావు, ఎల్డీఎం తిరుపతి, డీఈవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

గ్రామస్తులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కాళేశ్వరం/పలిమెల, జూలై 23: గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో లోతట్టు గ్రామాల వాగులు, వంకల్లోకి వరద పోటెత్తుతున్నందున వాటిని దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. మంగళవారం మహదేవపూర్ మండలం పలుగుల, కుంట్లం గ్రామాలకు కారు వెళ్లకపోడంతో ఆయన బైక్‌పై నాలుగు కిలోమీటర్లు ప్రయాణించి గ్రామాలను సందర్శించారు. అలాగే పలిమెల మండలకేంద్రంతో పాటు లెంకలగడ్డ, పంకెన, సర్వాయిపేట, నీలంపల్లి, దమ్మూరు, ముకునూరు గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. లోలెవెల్ వంతెనలు, కాజ్‌వేల పైనుంచి ప్రయాణిస్తే ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. తహసీల్దార్ ప్రహ్లాద్, హేమ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకుల్లో దళారులను అరికట్టాలి

టేకుమట్ల, జూలై 23 : బ్యాంకుల్లో ఎక్కువ రుణాలు ఇప్పిస్తామని రైతుల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మల్లేశ్ అన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న తరుణంలో ఎక్కువ రుణం ఇప్పిస్తామని దళారులు మభ్యపెడుతున్నారన్నారు. బ్యాంక్ అధికారులు వారిని కట్టడి చేసి కొర్రీలు లేకుండా నేరుగా రైతులకే రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మాఫీ రుణం పాత బాకాయిల కింద చూసుకోకుండా, భూమి ఉన్నా లేకున్నా మాఫీ రుణం ఇవ్వాలన్నారు. ఆయన వెంట సంగి రాజు, సాద శ్రీనివాస్ ఉన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రికి వినతి

ఏటూరునాగారం, జూలై 23 : ఇండ్ల స్థలాలు కేటాయించాలని వరద బాధితులు ఏటూరునాగారంలో మంత్రి సీతక్కను కోరారు. వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం మంత్రి ఏటూరునాగారంలోని ఓడ వాడను సందర్శించారు. కాగా, 11, 1 వార్డుకు చెందిన వరద బాధితులు మంత్రితో మాట్లాడారు. తరచూ వరదలు వచ్చి ఇండ్లు మునిగి తాము ఇబ్బంది పడుతున్నామని, కోడి పుంజుల అంగడి, జీడి వాగు ప్రాంతంలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముంపునకు గురవుతున్న ఒకటి, రెండో వార్డుల వారికి తప్పకుండా ఇంటి స్థలాలు, ఇండ్లు ఇవ్వాలన్నారు. కాగా, వానలొచ్చినపుడు మేము వస్తున్నాం, మీరు గుర్తు చేస్తున్నారు.

నీతక్కతో మాట్లాడుతున్న వరద బాధితులు

ఎండాకాలంలో మీరు నిద్ర పోతున్నారు. మేము నిద్రపోతున్నామంటూ సీతక్క సమాధానం ఇచ్చారు. బాధితుల పేర్లతో ఇంటి స్థలాల కోసం లిస్టు తయారు చేస్తే ఫారెస్టు భూములు ఉంటే వారితో మాట్లాడుతాం లేకుంటే రెవెన్యూ భూమి ఉంటే తప్పకుండా కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

కృష్ణకాలనీ, జూలై 23: మున్సిపల్ పరిధిలోని కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆచప కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రం, బాంబుల గడ్డ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు, తుమ్మల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీధి కుక్కలను ఎనిమల్ బర్త్ కేర్ యూనిట్‌కు తరలించి కు.ని ఆపరేషన్లు చేసి, సంరక్షణ అనంతరం వాటిని పట్టుకున్న స్థానాల్లో విడిచిపెట్టాలన్నారు. డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలన్నారు. సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డులో వర్మీ కంపోస్టు తయారు చేసి ఆదాయం సమకూర్చేలా మున్సిపాలిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. తుమ్మలకుంట చెరువును అందంగా తీర్చిదిద్దాలన్నారు. వాకింగ్ ట్రాక్, పూల మొక్కలు, కూర్చోడానికి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదం పంచేలా తయారు చేయాలన్నారు. వంద పడకల దవాఖాన వెనుక వైపు నీర్వ నిల్వ ఉండకుండా గ్రావెల్‌తో నింపి, డ్రైనేజీలు నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేశ్వర్, ఏఈ మానస, టీపీవో సునీల్, పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఒకరికి గాయాలు

వాజేడు, జూలై 23 : మండలంలోని అయ్యవారిపేటలో సోమవారం బాలుడిపై కుక్కలు దాడి చేసి గాయపర్చిన ఘటన మరువక ముందే ఇదే గ్రామానికి చెందిన బొల్లె నర్సింహులుపై మంగళవారం వీధి కుక్క దాడి చేసి గాయపర్చింది. నర్సింహులు కిరాణా దుకాణానికి వెళ్తుండగా దాడి చేసి బుజం, చేతిపై కరించింది. దీంతో బాధితుడు స్థానికంగా వైద్యం చేయించుకున్నాడు. ఒక్కరోజు వ్యవధిలో రెండు సంఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

గాయపడిన నర్సింహులు

విద్యుదాఘాతంతో రైతుకు..

కాటారం: మండలంలోని ఎర్ర గుంటపల్లికి చెందిన రైతు గుర్రాల రమేశ్ మంగళవారం విద్యుదాఘాతానికి గురయ్యాడు. బాధితుడి కథనం ప్రకారం.. రమేశ్ తన పొలం వద్దకు వెళ్తూ గట్టుపై నుంచి నడుస్తుండగా జారిప డ్డాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తీగలు తగలడంతో షాక్‌కు గురయ్యాడు. చేతి వేళ్లకు తీవ్రగాయాలై అస్వస్థతకు గురవడంతో భూపాలపల్లి 100 పడకల దవాఖానకు తరలించారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

డీఎంహెచ్‌వో మధుసూదన్

మహదేవపూర్, జూలై 23 : ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్‌వో మధుసూదన్ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన అంబట్‌పల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. పీహెచ్‌సీలో వార్డుల్లో తిరుగుతూ సౌకర్యాలు, వైద్యసేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. వ్యాధుల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఆయన వెంట దోమ కాటు నివారణ సబ్ యూనిట్ ఆఫీసర్ అలీ, డీడీవో డాక్టర్ మానిక, జగదీశ్, హెల్త్ సూపర్ వైజర్ మాషూక్ అలీ, వైద్య సిబ్బంది ఉన్నారు.

వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా వైద్యాధికారి మధుసూదన్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ములుగురూరల్, జూలై 23 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండడంతో పాటు జాగ్రత్తలు పాటించాలని జిల్లా టీబీ, హెచ్ ఐవీ, లిప్రసీ, బ్లడ్ బ్యాంక్, కీటక జనిత వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగాం అధికారి పోరిక రవీందర్‌నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రం పరిధిలోని మాధవరావుపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులతో పాటు సీజన్ వ్యాధులు ఏ విధంగా సంక్రమిస్తాయో వివరించారు. రవీందర్ మాట్లాడుతూ దోమలు నివసించే ప్రదేశాలను పరిశీలించి, వాటి భారీ నుంచి మనల్ని మనం కాపాడుకోడానికి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్య సమస్య తలెత్తిన వెంటనే ప్రభుత్వ దవాఖానకు సంప్రదించాలని సూచించారు. డాక్టర్ దీప్తి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు సహకరించాలి

కాటారం : సీజనల్ వ్యాధుల నియంత్రణకు సహకరించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక ప్రజలను కోరారు. దామెరకుంట సబ్ సెంటర్ పరిధి గంగపురి, మల్లారం గ్రామాల్లో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే నిర్వహించాలన్నారు. దోమల వ్యాప్తితో మలేరియా, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు వస్తాయని, ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ తిరుపతి రెడ్డి, ఎంపీహెచ్‌వో తిరుపతి, సూపర్‌వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కాచి చల్లార్చిన నీటినే తాగాలి

వెంకటాపురం(నూగూరు): వానకాలంలో ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని ఎదిర వైద్యాధికారిణి భవ్యశ్రీ సూచించారు. మంగళవారం మండలంలోని రామచంద్రాపురం, నూగూరు, చర్చిపేట గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. వైద్యాధికారి వినయ్, సిబ్బంది మనోహర్, యాకలక్ష్మి, రామకృష్ణ, భూపతి, వీరలక్ష్మి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

టేకుమట్ల, జూలై 23 : మండలంలోని పంగడిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మాచర్ల రవీందర్‌గౌడ్ తాటిచెట్టు ఎక్కుతండగా జారిపడి గాయాలపాలయ్యాడు. కుటుబ సభ్యుల కథనం ప్రకారం.. రోజు మాదిరిగానే సోమవారం రవీందర్‌గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండా ప్రమాదవశాత్తు పడిపోవడంతో చెయ్యి విరిగింది. వెంటనే చిట్యాల ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరుతున్నారు.

రాళ్లవాగు వద్ద తెగిపోయిన రోడ్డును దాటుతున్న ప్రజలు

ప్రమాదమని తెలిసినా సాహసం

ములుగురూరల్, జూలై 23 : ప్రమాదమని తెలిసినా ప్రజలు సాహసం చేసి రాళ్లవాగు దాటుతున్నారు. బండారుపల్లి నుంచి పాపయ్యపల్లి, నర్సాపూర్, కేశవాపూర్, సింగరికుంటపల్లి గ్రామాలకు వెళ్లే రాళ్లవాగు వరదలకు రోడ్డు తెగిపోయిన విషయం తెలిసిందే.. బండారుపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు సైతం తమ పొలాల వద్దకు పనుల కోసం వెళ్లేందుకు దాటుతున్నారు. గుంతలు ఉంటే అందులో పడి అనుకోని ప్రమాదాలు చోటుచేసుకొనే అవకాశం ఉంది. అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో పాటు తాత్కాలికంగా నిర్మాణం చేపట్టకపోడంతో ప్రజలు, రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో వాగు దాటుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రుణ మాఫీపై ఏఈవోలను సంప్రదించాలి

మహాముత్తారం, జూలై 23 : రుణమాఫీపై సందేహాలపై రైతు వేదికల్లో ఏఈవోలను సంప్రదించాలని ఏవో సతీశ్ అన్నదాతలకు సూచించారు. కోర్లకుంట, మాదారం, జిలపల్లి, స్తంభంపల్లి, వజినేపల్లి, ములుగుపల్లి, పోలారం రైతులు స్తంభంపల్లి పీపీ రైతు వేదిక ఏఈవో శివకృష్ణను, ముత్తారం, యామన్‌పల్లి, నిమ్మగూడెం, మినాజీపేట, గండికామారం, నర్సింగాపూర్ గ్రామాల రైతులు ఏఈవో పుష్పలతను, బోర్లగూడెం, పెగడపల్లి, ప్రేమ్‌నగర్, ఎత్నారం, సింగంపల్లి, కనుకునూర్, రెడ్డిపల్లి, రేగులగూడెం, స్తంభంపల్లి పీకే, సింగారం గ్రామాల రైతులు ఏఈవో అస్మాను బోర్లగూడెం రైతు వేదికలో సంప్రదించాలన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి

గోవిందరావుపేట, జూలై 23 : గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రజలు పూర్తిస్థాయిలో సమీకరించాలని ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ జవహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చల్వాయిలోని జీపీ సమావేశహాల్‌లో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం చేపట్టాల్సిన పలు అంశాలను గ్రామసభ ద్వారా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతితో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భారతీ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

ములుగురూరల్, జూలై 23 : చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన ఘటన మండలంలోని కన్నాయిగూడెం గ్రామ శివారు లక్నవరం సరస్సులో మంగళవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యాట సాంబయ్య(55) మరో ఆరుగురు మత్స్యకారులతో తెప్పపై చెరువులో వలలు వేసేందుకు మధ్యాహ్నం చెరువులోకి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకొని నీటిలో మునిగాడు. తోటి మత్స్యకారులు సాంబయ్యను నీటిలో నుంచి ఒడ్డుకు తీసుకువస్తుండగా మృతి చెందాడు. ములుగు ఎస్సై-2 రామకృష్ణ అక్కడికి చేరుకొని మృతికి గల కారణాలపై ఆరా తీశారు.

జీవో 317లోని ఉపాధ్యాయుల అభ్యర్థనల పరిశీలన

భూపాలపల్లి రూరల్, జూలై 23 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈరోజు (జూలై 23), రేపు (జూలై 24) మధ్యాహ్నం ఒంటిగంట వరకు భూపాలపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో జీవో 317లోని ఉపాధ్యాయుల అభ్యర్థనలను పరిశీలించనున్నట్లు డీఈవో రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికత ఆధారిత కేటగిరి, భార్యా భర్తల (స్పౌస్) కేటగిరీ, దివ్యాంగుల కేటగిరీ, వైద్య ధ్రువీకరణపత్రం, తదితర వివరాలు క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక గెజిటెడ్ హెచ్ఎం, ఒక సహాయక ఉపాధ్యాయుడిని నియమించామన్నారు. మంగళవారం జరిగిన ఉపాధ్యాయుల వివరాల పరిశీలనలో ఎంఈవోలు ఏ దేవా, వీ ప్రభాకర్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, ఏఎంవో కాగిత లక్ష్మణ్, సీఎంవో సామల రమేశ్, జీసీడీవో శైలజ, ఏఎస్‌వో రామకృష్ణ, ఏసీజీఈ రవీందర్‌రెడ్డి, సమ్మయ్య, శనిగరపు భద్రయ్య, కృష్ణమోహన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

ప్రజాపాలన డేటా ఎంట్రీని పూర్తి చేయాలి

గోవిందరావుపేట, జూలై 23 : ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ సూచించారు. మండలంలోని పస్రా హైస్కూల్‌లో నిర్వహిస్తున్న డేటా ఎంట్రీని ఆమె పరిశీలించారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు అర్హులు, అనర్హుల డేటాను చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డేటా ఎంట్రీపై ఎంపీడీవో జవహర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. మరో రెండు రోజుల్లో పూర్తమవుతుందని తెలపడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

గుడిసెలు తొలగించండి

గిరిజనులకు అటవీశాఖ తుది నోటీసు

ఏటూరునాగారం, జూలై 23 : మండలంలోని రిజర్వు ఫారెస్టు 141 కంపార్టుమెంట్‌లో వేసుకున్న గుడిసెలను ఖాళీ చేయకపోతే పోలీసుల ద్వారా ఖాళీ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు గుడిసె వాసులను హెచ్చరించారు. మంగళవారం గుడిసె వాసులకు నోటీసులు అందచేస్తూ ఇస్తూ ఇది చివరిదిగా పేర్కొన్నారు. రొయ్యూరు, శంకరాజుపల్లి గ్రామాలకు చెందిన కొందరు గిరిజనులు స్థలాలు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకున్నారు. అటవీ అధికారులు పలు మార్లు హెచ్చరించి గుడిసెలు తొలగించినప్పటికీ మళ్లీ వేసుకుంటున్నారని, అటవీ భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడం గుడిసెలు వేయడం చట్టరీత్యా నేరమన్నారు. గుడిసెలకు సంబంధించి హక్కు పత్రాలు ఉంటే చూపించాలని లేకుంటే వెంటనే గుడిసెలు తొలగించాలని అధికారులు సూచించారు. లేకపోతే పోలీసుల ద్వారా అందరినీ ఖాళీ చేయించి గుడిసెలు తొలగించి కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈవిషయంలో గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

బైక్‌ను ఢీకొట్టిన ఆర్డీవో వాహనం

ఇద్దరి పరిస్థితి విషమం

గణపురం, జూలై 23: మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పరకాల – భూపాలపల్లి జాతీయ రహదారి కొంపల్లి క్రాస్ వద్ద మంగళవారం ఆర్డీవో బొలెరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. గాంధీనగర్ వైపు నుంచి భూపాలపల్లి వైపు వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న పుల్లూరి రామయ్యపల్లికి చెందిన పర్శ సంపత్, కొంపెల్లి గ్రామానికి చెందిన సడాల ఎల్ల